వార్త సోమవారం 1 ఆగస్టు 2011

# ఆధార్‌కు వ్యతిరేకంగా ఆందోళన

**పంజగుట్ట, జులై 31 ప్రభాతవార్త :** పౌరుల వ్యక్తిగత సే ్వచ్ఛను హరించివేస్తున్న ఆధార్ కార్డులకు వ్యతిరేకంగా నగరవాసులు నిరసన గళాన్ని వినిపించబోతున్నారని డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ నేషనల్ ఎలయన్స్ ఆఫ్ పీపుల్స్ మూవ్‌మెంట్స్, హ్యూమన్‌రైట్ స లా నెట్‌వర్క్ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్రంలోని వివిధ సామాజిక సేవాసంస్థలు, స్వచ్ఛంధ సంస్థలకు చెందిన ప్రతినిధులు విలేకరుల సమావేశంలో తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు. డిడిఎస్ కన్వీనర్ సతీష్ బాబు మాట్లాడుతూ ఆధార్‌కార్డులు వ్యక్తిగత స్వేచ్ఛను హరించడంతో పాటు బలవంతపు చర్యగా, కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలుగా ఉండడం వల్ల వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. మొదట ఈ కార్డులు స్వచ్ఛందమైనవని నిర్భంధమేది లేదని చెప్పి ఇప్పుడు వంటగ్యాస్ కనెక్షన్ తీసుకోవాలన్నా, రేషన్‌కార్డు పొందాలన్నా ఆధార్ కార్డు ఉండాల్సిందేనంటూ నిబంధనలు విధించడం అన్యాయమన్నారు. దీని ద్వారా ప్రభుత్వం ఇచ్చిన ఓటరు కార్డులు, రేషన్‌కార్డులు, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్ పౌరుల గుర్తింపు విషయంలో పనికిరానివైపోతున్నాయని అభిప్రాయపడ్డారు.

ఈ దేశంలో పౌరుల గుర్తింపునకు ఆధార్ కార్డు ఒక్కటే అనడం ఈ దేశపౌరులను అవమానపరిచినట్లుగా ఉందని తెలిపారు. బయోమెట్రిక్ డేటా ఆధారంగా ప్రజలకు గుర్తింపు కార్డు ఇవ్వడాన్ని మహాత్మా గాంధీ ఆనడే వ్యతిరేకించారని గుర్తు చేశారు. యుఐడి ప్రాజెక్టు న్యాయ సూత్రాలకు ప్రాథమిక హక్కులను వ్యతిరేకమని, రాజ్యాంగంలోని 21వ అధికరణం కింద జీవించే హక్కుకు, వ్యక్తిగత స్వేచ్ఛకు విఘాతం కల్పిస్తుం దని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా భారతప్రభుత్వం దీనిని తక్షణమే నిలిపివేసి ఆ కాంట్రాక్టులను రద్దుచేయాలని, రాష్ట్ర. ప్రభుత్వం యుఐడీతో చేసుకున్న ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వీటికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సరస్వతి, షకిల్ తదితరులు పాల్గొన్నారు.